విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 14 సెప్టెంబరు 2025 8 పేజీలు

నేడు ముఖ్యమంత్రి పర్యటన

➩ పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: 14, 15 తేదీల్లో తిరుపతి రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగే జాతీయ మహిళా సాధికారక సదస్సుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా 14న ఉదయం విజయవాడ, ఉండవల్లి ముఖ్యమంత్రి నివాసం నుంచి ఉదయం 7:30 గంటలకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 9 గంటలకు తిరుపతి నగరంలోని తన పల్లి రోడ్డు హెలిపాడ్ వద్దకు చేరుకోనున్నారు. తదుపరి 9:20 గంటలకు బయలుదేరి 9:32 నిమిషాలకు కొర్లకుంట శ్రీ కన్వెన్షన్ సెంటర్ వద్ద వివాహ కార్యక్రమంలో పాల్గొంటారు. తదుపరి 9:55 గంటలకు రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు.

2లో



అతివలకే అగ్రస్థానం

- మహిళా సాధికారత దిశగా సర్కార్ అడుగులు

- నేడు, రేపు తిరుపతిలో జాతీయ స్థాయి సదస్సు

- హాజరుకానున్న జాతీయ కమిటీ సభ్యులు

- కట్టుదిట్టమైన భద్రత, ఏర్పాట్లు సిద్ధం చేసిన యంత్రాంగం

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: అతివలకే అగ్రస్థానం కల్పించాలన్న సర్కార్ అలోచనలకు అడుగులు పడుతున్నాయి. ప్రతి అంశంలోనూ మహిళల సాధికారత లక్ష్యంగా పాలకులు పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది. కాగా జాతీయ మహిళ సాధికారత సదస్సును తిరుపతిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆదివారం తిరుపతి నగరంలో జరిగే ఈ జాతీయ సదస్సులో జాతీయ స్థాయి కమిటీ హాజరుకానున్నారు. తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారత సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి.రెండు రోజుల పాటు జరిగే సదస్సుకు ఆదివారం నుంచి తిరుపతి పలువురు ప్రముఖులకు ఆతిథ్యం ఇవ్వనుంది. సదస్సును విజయవంతం చేయటానికి,హాజరయ్యే అతిథులకు అదిరిపోయే ఆతిథ్యం ఇవ్వడానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పలుసార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు సెప్టెంబర్ 14, 15 తేదీల్లో నిర్వహించబోయే ఈ సదస్సుకు దేశ నలుమూలల నుంచి మహిళ పార్లమెంటు సభ్యులు, స్పీకర్లు, గవర్నర్లు, శాసనసభ్యులు,శాసన మండల సభ్యులు, కేంద్ర, రాష్ట్ర మహిళ సాధికారత కమిటీ సభ్యులు పాల్గొననున్నారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల మహిళా సాధికారత కమిటీ సభ్యుల బృందం,లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్ సభ డిప్యూటీ స్పీకర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

2లో



చిత్తూరు ఆసుపత్రిలో..

డాక్టర్లపై దాడి

- డాక్టర్లు నిరసన

విశాలాంధ్ర - చిత్తూరు : జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లపై చిత్తూరు నగరానికిచెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. ఈ సంఘ టనలో ముగ్గురు డాక్టర్లు గాయపడ్డారు. దాడి నిరసిస్తూ శనివారం చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు నిరసన చేపట్టారు. దీనికి సంబంధించి చిత్తూరు టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు నగరానికి చెందిన మొగులేశ్వర్ అనే యువకుడు శనివారం వేకువజామున చేతికి గాయమైనందుని ఆసుపత్రికి వెళ్లారు. ఈ క్రమంలో డాక్టర్లతో గొడవపడ్డాడు. తదుపరి హాస్పిటల్ నుంచి వెళ్లి న ముగిలేస్వర్ మరో ఐదు మంది తన స్నేహితులను తీసుకెళ్లి విధి నిర్వహణలో ఉన్న డాక్టర్లు రక్షిత్, శరన్, యోగేష్ లపై దాడి చేశారు. ఈ సంఘటనలో డాక్టర్ రక్షిత్ గాయపడ్డారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి ఒకరినిఅరెస్ట్ చేయడం జరిగిందని , మిగిలిన వారి కోసం గాలిస్తున్నట్లు సిఐ తెలిపారు.

తిరుపతి జిల్లా ఎస్పీగా సుబ్బరాయుడు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాలో నేరాలను నియంత్రించడంలో తనదైన శైలిలో పనిచేసిన మాజీ ఎస్పీ సుబ్బరాయుడు ఐపీఎస్ మళ్లీ తిరు పతి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టబో తున్నారు.

వార్త 2లో

చిత్తూరు జిల్లా ఎస్పీగా తుషార్ డూడి

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా ఎస్పీగా తుషార్ దూడి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జిల్లా ఎస్పీ గాకొనసాగుతున్న మణికంఠ చందోల్ ను బదిలీ చేస్తూ ఆయన స్థానంలో ప్రస్తుతం బాపట్ల ఎస్పీగా

వార్త 2లో

పలమనేరులో..

ఒంటరి ఏనుగు హల్చల్

- భయాందోళనలో పట్టణ ప్రజలు
- ఏనుగు దాడిలో అటవీశాఖాధికారికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు

2

గంజాయి నివారణలో...

కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం

- రౌడీల పై అసాంఘిక శక్తులపై పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి
- రోజువారి దౌర్జన్యాలను కట్టడి చేయడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి
- గత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం శాంతియుత ర్యాలీలో వామపక్ష , ప్రజాసంఘాల నేతల ఘాటు విమర్శలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో గంజాయి మత్తు పదార్థాలు నివారించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని అందులో ప్రధానంగా పోలీసులు వైఫల్యం కూడా కొట్టొచ్చినట్టు కనబడుతున్నదని సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆర్.పి.ఐ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా విమర్శించారు శనివారం స్థానిక గాంధీ విగ్రహం నుండి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు తిరుపతి ప్రశాంతతను కోరుతూ వామపక్ష ప్రజాసంఘాల నేతలు కార్యకర్తలు శాంతియుత ర్యాలీని

2లో

నేడు ముఖ్యమంత్రి పర్యటన

(మొదటి పేజీ తరువాయి) అనంతరం 10:05 నుంచి 10:20 వరకు ప్రజాప్రతినిధులతో సమావేశం, 10:20 గంటలకు పార్లమెంట్ స్పీకర్, పార్లమెంట్, శాసనసభ కమిటీ చైర్ పర్సన్ లతో సమూహ ఫోటోలు 10:30 నుంచి 1 గంట వరకు జాతీయ మహిళా సాధికారత సదస్సులో పాల్గొని అనంతరం తిరిగి మధ్యాహ్నం 2:15 గంటలకు హెలికాప్టర్లో బయలుదేరి సాయంత్రం మూడు గంటల 45 నిమిషాలకు తాడేపల్లి మండలం, ఉండవల్లి ముఖ్యమంత్రి నివాసానికి చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలోతిరుపతిలోనగరంలోపలుప్రదేశాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

అతివలకే అగ్రస్థానం

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, జాతీయ మహిళా సాధికారత కమిటీ చైర్ పర్సన్ పురందేశ్వరి, రాష్ట్ర మహిళా సాధికారత కమిటీ చైర్ పర్సన్ గౌరు చరిత రెడ్డి, తిరుపతి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, మరి కొంతమంది మంత్రులు, తదితరులు ఈ సభకు హాజరు కానున్నారు. ఈ జాతీయ మహిళల సాధికారతలో కొన్ని నూతన ఒరవడి తీసుకురానున్నట్లు తెలుస్తుంది. తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఈ జాతీయ మహిళా సాధికారత సమావేశాలకు రాష్ట్ర, జాతీయ ప్రముఖులు రానున్న నేపథ్యంలో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు.అన్ని విధాలైన సాంకేతిక సౌకర్యాలు, భద్రతా చర్యలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. చంద్రగిరి రాయల వారి కోటలో సౌండ్ సిస్టంతో పాటు వివిధ సౌకర్యాలు ఏర్పాటు చేశారు.అతిథులకు అదిరిపోయే ఆతిథ్యం ఇవ్వటానికి వివిధ కమిటీలను ఏర్పాటుచేశారు. అధికారులందరూ ఈ సమావేశం పైన దృష్టి సారించి ,ఏర్పాట్ల కల్పనకు పూనుకున్నారు.మహిళా సాధికారత కార్యక్రమానికి తిరుపతి పరిసర ప్రాంతాలు ప్రముఖులకు కేటాయించిన ప్రదేశాలలో భద్రత కట్టుదిట్టం చేశారు.తిరుపతి విమానాశ్రయం నుంచి చంద్రగిరి రాయలవారి కోట వరకు అడుగడుగునా జాతీయ మహిళ సాధికారత సదస్సు ను గుర్తుకు తెచ్చే విధంగా పనులు పూర్తిచేశారు. రాయలవారి కోట రహదారిలో బారికేడ్లను ఏర్పాటుచేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.అడుగడుగునా పోలీసులు పహారా కాస్తున్నారు. సభను విజయవంతం చేయటానికి అతిథులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడటానికి అధికారులు ముమ్మరంగా కృషి చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి) నిర్వహించారు ఈ ర్యాలీ నీ ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు జిల్లా కార్యదర్శి పి మురళి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పి వెంకటరత్నం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు పి అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా రాజకీయ రౌడీ మూకల నుండి తిరుపతి నగరాన్ని కాపాడడంలో అటు కూటమి ప్రభుత్వం ఇటు జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందని ఇది ఇలాగే వదిలేస్తే తిరుపతిలో శాంతిభద్రతలు క్షీణించి ఒక భయానిక వాతావరణం ఏర్పడుతుందని నాయకులు ఆవేదన చెందారు గత ప్రభుత్వం విధానాల ను ఏమాత్రం వదిలిపెట్టకుండా కూటమి ప్రభుత్వం ఆ విధానాలనే కొనసాగించే క్రమంలోనే పవిత్ర పుణ్యక్షేత్రంలోకి గంజాయి హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలను విచ్చలవిడిగా సరఫరా చేయడం వల్ల యువత పూర్తిగా గంజాయి మత్తులో అరాచకాలకు పాల్పడుతున్నారని వారు ఘాటుగా విమర్శించారు రౌడీలు రాజకీయ అండదండలను అడ్డం పెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర వహించడం అత్యంత బాధాకరమన్నారు ప్రజలను రక్షించాల్సిన పోలీసులే రౌడీలకు గంజాయి బ్యాచ్ లకు వత్తాసు పలుకు వారికి అండగా ఉంటున్నారని తిరుపతి నగరంలో చర్చలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు తిరుపతి పవిత్రత ను దృష్టిలో ఉంచుకొని కూటమి పాలకులు నాయకులు అలాగే పోలీసులు తిరుపతి పరిరక్షణ కొరకు చిత్తశుద్ధితో వ్యవహరించాలని వారు సూచించారు తిరుపతి పవిత్రతకు భంగం కలిగించే ఎవరినైనా ఉపేక్షించకూడదని అలా ఉపేక్షించితే తిరుపతిలో అనేక రకాలుగా ప్రమాదాలు వాటిల్లుతాయని వారు హెచ్చరించారు తిరుపతి పరిరక్షణకై వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల నేతలు చేపట్టిన శాంతియుత ర్యాలీకి ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చింది. ఈ శాంతియుత ర్యాలీలో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ బండి చలపతి ఉదయ్ కుమార్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం జయ చంద్ర, సాయిలక్ష్మి, బుజ్జి , రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిఎంసి భాస్కర్ సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ నాయకులు ఆర్ వెంకయ్య కుడుముల విజయ్ కుమార్ సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి రామకృష్ణ ఆర్ బలరాం ఎన్ శివ కేవై రాజా మహేంద్ర శ్రీనివాసులు వెంకటేష్ బాబు ప్రమీల విజయ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా ఎస్పీగా తుషార్ డూడి

(మొదటి పేజీ తరువాయి) పనిచేస్తున్న తుషార్ దూ డి నియమించింది. 2018 బ్యాచ్ ఐపీఎస్ అధికారైన తుషార్ దూ డి గతంలో గ్రేహౌండ్స్ కమాండర్ గా, చింతపల్లి అల్లూరి సీతారామ రాజు అదనపల్లి ఎస్పీగా, వైయస్సార్ కడప గుంటూరు జిల్లాలో ఎస్పీ గా విధులు నిర్వహించారు.

తిరుపతి జిల్లా ఎస్పీగా సుబ్బరాయుడు

(మొదటి పేజీ తరువాయి) గంజాయి, మాదక ద్రవ్యాల విక్రయ సంస్థలు, నేర వ్యవస్థ నిర్మూలించడంలో కఠిన చర్యలతో ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన సుబ్బరాయుడు ప్రజలలో 'సింగం' గా పేరొందారు. పోలీస్ శాఖలో తన ఉక్కు పట్టుదల, సమర్థవంతమైన విధానాలతో సుప్రసిద్ధుడైన సుబ్బరాయుడు గతంలో తిరుపతి ఎస్పీగా ఉన్నప్పుడు జిల్లాలో నేర పరిస్థితిని పక్కన పెడుతూ, నేరస్థులపై కఠిన చర్యలు చేపట్టి స్థానిక జనాల్లో భరోసా నింపారు. ఏప్రిల్ నెలలో వైకుంఠ ద్వారం టిక్కెట్ల వ్యవహారంపై చోటు చేసుకున్న వివాదం కారణంగా బాధ్యత వహించి బదిలీపై వెళ్లిన ఆయన, ఆ తరువాతి ఆరు నెలలుగా వివిధ స్థాయిల్లో సమగ్ర పరిశీలనలలో పాల్గొని, నేర పరిస్థితిని నిలువుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఈ నెలలో అధికారుల సమీక్ష అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని సుబ్బరాయుడు ను తిరిగి తిరుపతి జిల్లా ఎస్పీగా నియమించనున్నట్లు వెల్లడించింది. అధికార వర్గాల ప్రకారం, సుబ్బరాయుడు తిరుపతి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే జిల్లా వ్యాప్తంగా నేర వ్యతిరేక చర్యలు మరింత వేగవంతం చేయనున్నారు. మాదకద్రవ్యాల విక్రయాలు, గంజాయి అక్రమ మాఫియా నెట్వర్క్లు, స్వచ్ఛంద నేరకార్యక్రమాల్లో కీలక చరిత్ర రాయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయాన్ని సామాజిక వర్గాలు, ప్రజాసేవకులు, అఖిల భారత పోలీస్ సంఘం అధినేతలు సమర్థిస్తూ అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, న్యాయ విధానం పరిరక్షణ, ప్రజల భద్రత కోసం సుబ్బరాయుడు చేసిన కృషిని గుర్తిస్తూ, ఈ నియామకం ప్రజలకు మంచి సంకేతంగా నిలవుతుందని భావిస్తున్నారు. ప్రస్తుత సమయంలో తిరుపతిలో ప్రజలలో గల నేర భయాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు, న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేయేందుకు, పోలీస్ సేవలను ప్రజల నమ్మకానికి తగినవిగా తీర్చిదిద్దేందుకు ఆయన కీలక పాత్ర పోషించనున్నారు. నేరస్థులు మాత్రం ఇప్పటికే భయంతో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నారు. తిరుపతి ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు మద్దతుతో ఆయన నూతన ఎస్పీగా వచ్చే సందర్భంగా వేచి చూస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ తిరుపతి జిల్లాకు సింగం రీఎంట్రీ అని చెప్పాలి.

ఒంటరి ఏనుగు హల్చల్

విశాలాంధ్ర - పలమనేరు : మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ స్వామి గుడి వద్ద ఒంటరి ఏనుగు శనివారం హల్చల్ చేసింది. ఏనుగును గమనించిన వాకర్స్ సమాచారాన్ని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజే శారు. అక్కడనుండి ప్రశాంత్ నగర్ లోకి ప్రవేశించిన ఒంటరి ఏనుగును అటవీ ప్రాంతంలోకి ట్రాకర్స్ సహాయంతో అటవీశాఖ అధికారులు మళ్ళించే ప్రయత్నం చేశారు. జనావాసాల్లోకి గజరాజు వచ్చేయడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. . ఎక్కడ తమపై దాడి చేస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఏనుగుని చూసేందుకు ప్రజలు రోడ్లపైకి రావడంతో ఏనుగును అడవిలోకి తరలించేందుకు అటవీశాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, ట్రాకర్స్ లు నానా తంటాలు పడి ఎట్టకేలకు సుమారు 7 గంటల పాటు శ్రమించి అడవుల్లోకి మళ్ళించారు. దీంతో ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా ఏనుగు సైతం క్షేమంగా క్షేమంగా అటవీ ప్రాంతంలోకి మళ్ళించడంతో అధికారులు ఊపిరి పిలుచుకున్నారు.ఈ ఘటనలో చేయి, కాలు ఫ్రాక్చర్ అయ్యి తీవ్రంగా గాయపడిన సెక్షన్ ఆఫీసర్ సుకుమార్ ను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.ఈ సందర్భంగా సబ్ డి ఎఫ్ ఓ వేణుగోపాల్ మాట్లాడుతూ...... పలమనేరు గంగవరం మండలాల్లో శనివారం ఉదయం ఓ ఒంటరి అటవీ ఏనుగు జనావాసాల్లో ప్రవేశించి హల్చల్ సృష్టించిందన్నారు. ఏనుగును అడవిలోనికి తరలించే క్రమంలో మా సిబ్బంది గాయపడిన ఒంటరి ఏనుగు కు, ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా అడవిలోకి క్షేమంగా మళ్ళించడం జరిగిందని . ఈ డ్రైవ్ కు సహకరించిన పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వంచనకు మారుపేరు జగన్‌మోహన్‌రెడ్డి

- డాక్టర్ ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వంచనకు మారుపేరు వైస్ జగన్‌మోహన్‌రెడ్డి అని టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు అన్నారు. శనివారం టీడీపీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయనమాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు అయ్యాక ఒక మాట మాట్లాడే జగన్ మాటలకు స్థిరత్వం లేదని, అమరావతి పరిరక్షణ ఉద్యమాన్ని జగన్ ఎంత రాక్షసంగా అణిచేయాలని చూసాడో అందరూ చూసారని, ఇప్పుడు మళ్ళీ ఈ జెటర్న్ తీసుకోవడం వెనుక ఇంకేదో కుట్ర ఉందని రాష్ట్ర ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మడమ తిప్పడం, మాట తప్పడం నరనరాన జీర్ణించుకున్న జగన్ రెడ్డి బృందం నోటి వెంట మరో అబద్ధం పురుడు పోసుకున్నదని, మూడు రాజధానులు అని మేము ఎప్పుడూ చెప్పలేదని పచ్చి అబద్ధం చెబుతూ, ఈ విషయంలో జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఒప్పుకొని తమ పరువు తామే తీసుకుంటున్నారని ఎద్దేవాచేశారు. అమరావతి నిర్మాణానికి నిధులు అందకుండా చేయాలని ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఇతర ప్రపంచ దేవబ్యూలకు సమాచారం పంపించి అమరావతిని చిదిమేయాలని జగన్ బృందం ప్రయత్నించిందన్నారు. ఇపుడు సానుకూలంగామాట్లాడటం మరో కుట్రకు తెరలేపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసిఎస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

విశాలాంధ్ర పెద్దపంజాణి: మండలంలోని రాజు పల్లి పంచాయతీ రాజు పల్లి గ్రామ సమీపాన పేకాట ఆడుతుండగా సాయంత్రం 04.30 గంటలకు పెద్ద పంజాణి ఎస్సై ధనుంజయ రెడ్డి మరియు సిబ్బంది రాజుపల్లి సమీపములో గల అడ్డ వంకలో కొంతమంది వ్యక్తులు పేక ముక్కల సహాయముతో లోపల-బయట అనే జూదము ఆడుతుండగా 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 16250 డబ్బులు స్వాధీనము చేసుకొని వారిపై పంజాణి పోలీసు స్టేషన్ సి ఆర్. నెం.115/2025 యు /ఎస్ 9(1) ఏపీ గ్యామ్లింగ్ యాక్ట్ గా కేసు నమోదు చేయడమైనది.

17 నుండి 19 వరకు ప్రసన్న వెంకటేశ్వరుని పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సెప్టెంబరు 17 నుండి 19 వరకు పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం సెప్టెంబరు 16న సాయంత్రం అంకురార్పణ జరుగనుంది. యాత్రికుల వల్ల, సిబ్బంది వల్ల తెలియక జరిగే దోషాలవల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. పవిత్రోత్సవాల్లో మొదటి రోజైన సెప్టెంబరు 17న పవిత్ర ప్రతిష్ఠ, 18న పవిత్ర సమర్పణ, పవిత్ర హోమాలు చేపడతారు. చివరిరోజు 19న మహాపూర్ణాహుతి, పవిత్ర విసర్జన జరుగనుంది. పవిత్రోత్సవాల సందర్భంగా ప్రతి రోజు ఉదయం శ్రీదేవి, భూదేవి సమేతశ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామివారిఉత్సవర్లకుస్నపనతిరుమంజనం నిర్వహిస్తారు.

లోక్ అదాలత్ తీర్పు అంతిమం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: లోక్ అదాలత్ తీర్పు అంతిమమని సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్ అన్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. న్యాయమూర్తులు బేబీరాణి, శ్రీకాంత్‌తో కలిసి ఈ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ... లోక్ అదాలతో ఇచ్చే తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానం అన్నారు ,దీనికి తిరిగి అప్పీల్ లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్ష దారులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కోర్ట్ యందు పెండింగ్ లో ఉన్న అన్ని రకాల రాజీపడని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, లేబర్ కేసులు, సివిల్ కేసులు మరియు కోర్టు కురకు వెళ్లని రాజీ పడదగిన తగాదాలు లోక్ అదాలత్ తో పరిష్కరించుకోవచ్చు. లోక్ అదాలత్ అవార్డు అప్పీలు లేని అంతిమ తీర్పు అని తెలిపారు అనంతరం లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. అన్ని రకాల కేసుల ద్వారా రూ.88,47,261 నగదును రికవరీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, అన్ని శాఖల ఉన్నతాధికారులు, బ్యాంక్ సిబ్బంది , పారా లీగల్ వాలంటీరీలు, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పాలక మండలి నియామకానికి ప్రభుత్వ ఆమోదం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలంలో వెలసి ఉన్న ప్రసిద్ధ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయానికి కొత్తగా పాలక మండలి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ మేరకు ఎండోమెంట్స్ శాఖ అధికారులు తాజాగా జీవో విడుదల చేశారు. ధార్మిక పరిషత్, ఎండోమెంట్స్ విభాగం సభ్య కార్యదర్శి ప్రొసీడింగ్స్ ఆధారంగా ఆలయ ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్లు అధికారిక సమాచారం అందింది. ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ మరియు హిందూ రిలిజియస్ ఇనిస్టిట్యూషన్స్ మరియు ఎండోమెంట్స్ చట్టం, 1987 సెక్షన్ 15(1)(ఐ5) కింద ఈ నియామకాలు జరిగాయి. త్వరలోనే నియమితులు తమ బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. కొత్తగా బాధ్యతలు చేపట్టబోయే పాలక మండలి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తారని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అనాధాశ్రమంలో నల్లారి సోదరుల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: మదనపల్లిలో ఉన్న అనాధ పిల్లల ఆశ్రమంలో నల్లారి సోదరులు మాజీ ముఖ్యమంత్రి బిజెపి నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పీలేరు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను టిడిపి సీనియర్ నాయకులు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్.కె.వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసి అనాధ పిల్లలుకు పంచుతూ ఘనంగా నిర్వహించారు అదేవిధంగా ఆశ్రమంలో ఉన్న అనాధ పిల్లలకు ఒకరోజు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.కె. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ నల్లారి సోదరుల జన్మదినం సందర్భంగా అనాధాశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారు ఆ దేవదేవుని ఆశీస్సులతో బోయకొండ గంగమ్మ ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నాయన్నారు.

రాజనాల బండపై ప్రమాణాల జోరు

విశాలాంధ్ర - చౌడేపల్లి: చౌడేపల్లి మండలం సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై శనివారం సత్య ప్రమాణాలు జోరుగా కొనసాగించారు. ఉదయాన్నే టీటీడీ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రధాని అర్చకుడు కృష్ణమూర్తి చే ప్రసన్నా ఆంజనేయ స్వామి మరియు లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు నిర్వహించారు తరువాత చిత్తూరు,బంగారుపాలెం బి.కొత్తకోట నిమ్మలపల్లి మండలం బండ్లపై మొదలగు గ్రామాల నుంచి ప్రమాణాలకు హాజరు అయినారు కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు గత వారంలో ప్రమాణలు వచ్చిన వారికి ప్రమాణాలు చేయక మునుపే 50000 రూపాయలు రికవరీ అయినట్లు టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ తెలియజేశారు ఈ క్రమంలో భక్తులు ఆలయాన్నిదర్శించిఆంజనేయస్వామికి పూజలుఅందించారు.ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

అనాధ శవానికి పోలీసులు, మున్సిపల్ సిబ్బందిచే అంత్యక్రియలు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ ఆవరణం నందు ఒక అనాధ మృతిచెందినాడని స్థానికుల సమాచారం మేరకు ఏఎస్ఐ అశ్వత్ నారాయణ సంఘటన స్థలానికి చేరుకుని మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఉత్సవాలు సిబ్బందితో కలిసి అనాధ మృతదేహానికి పట్టణంలోని చెరువు నందు వారి సొంత నిధులతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ఐ అశ్వత్ నారాయణ మాట్లాడుతూ మృతదేహం యొక్క వివరాలను విచారించడం జరిగిందన్నారు. ఏ ఒక్కరు తమకు సంబం ధించిన వారు లేకపోవడంతో స్వతహాగా మేమే అంత్యక్రియ నిర్వహించామన్నారు ఒక అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించడం దేవుడు మాకు ఇచ్చిన ఒక వరం లాగా భావిస్తామన్నారు.

రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు జిఎంపురం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం డైట్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి కళ ఉత్సవ్ పోటీలలో మండల పరిధిలోని గంగమాం బాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. త్రిమితీయ దృశ కలలలో పదవ తరగతి చదువు తున్న ఆదిత్య, వాసు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. వీరు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు గైడ్ టీచర్ గుణశేఖర్ తెలియజేశారు. పాఠశాల హెచ్ఎం లలిత ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందించారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు పంపిన కార్మికులు

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ పిలుపు మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పున ప్రారంభించాలని . గత ప్రభుత్వ కాలంలో పెండిగలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లైము లను నిధులు మంజూరు చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లు తమ సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించాలని కోరుతూ పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా వైకుంటపురం ఆర్చి దగ్గర నిరసన తెలియజేసి పోస్ట్ బాక్స్ ద్వారా కార్డులు పంపడం జరుగుతుంది ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములులి ఏఐటి యుసి నగర కార్యదర్శి ఎన్.డి.రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన భవన నిర్మాణ కార్మికుల జీవన పరిస్థితులు మారలేదు అన్నారు కార్మికులు శతాబ్దాలకాలంగా పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 ను గత జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమలి బోర్డును నిర్వీర్యం చేసి కార్మికులందరికీ అన్యాయం చేసిన మాట వాస్తవంఅని, ఈ విష యాన్ని గ్రహించిన కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చినట్లయితే వచ్చిన వెంటనే సంక్షేమ బోర్డును ప్రారంభిస్తామని పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు మంజూరు చేస్తామని నమ్మ జూపి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఓట్లు గుంజుకుని అధికారం చేపట్టి సంవత్సరం గడిచినప్పటికీ ఇంతవ రకు సంక్షేమ బోర్డు పునః ప్రారం భం విషయం మాట్లాడకపోవడం అత్యంత బాధాకరం రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో 25 లక్షల మంది కార్మికుల సభ్యులుగా నమోదు అయినప్పటికీ ఇప్పటికైనా సంక్షేమ బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్న అనారోగ్యం గురైన సహజ మరణం లేక రోజు ఏదో ఒక నిర్మాణం వద్ద ప్రమాదవసత్తు మరణిం చిన కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ఆదుకోవలసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని. కార్మిక నిధులు కార్మిక ప్రయోజనాల కోసం ఖర్చు చేయాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయకుండా కాలయాపన చేయడం కార్మిక ద్రోహమే అన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు మంజూరు చేసి 50 సంవత్సర ములు నిండిన ప్రతి కార్మికునికి 5వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేసే విధమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరు పతి నగర అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు హరిబాబు శెట్టిపల్లి రవి స్ట్రీట్ వెండర్స్ నాయకులు ఎం.శ్రీనివాసులు ,ఆదామ్, మేస్త్రి వీర, మేస్త్రి నాగేంద్ర ,మేస్త్రి వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తులతో ఆర్థిక స్వావలంబన

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: చేతివృత్తులతో ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని టీడీపీ ఏర్పేడు మండల్యాధ్యక్షులు నాగరాజునా యుడు అన్నారు. పాపానాయుడుపేట రాస్ మహిళా భారతి, రాస్ జన శిక్షణ సంస్థ సహకారంతో మహిళా పొదుపుసంఘాల ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంచెల్లూరులో ఉచితటైలరింగ్ శిక్షణ కార్యక్మాన్ని ప్రారంభించారు. ఈ ంసదర్భంగా ఆయన మాట్లాడుతూ మహిల విద్య, ఆర్థిక, రాజకీయ, సామాజికంగాఅభివృద్ధి చెందు తుందన్నారు. రాస్ సంస్థ మహిళల అభ్యున్నతికి చేతివృత్తులశిక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు ఈ ఉచిత టైలరింగ్‌శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం వారికి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. రాస్ జనశిక్షణ డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ మహిళలు వందరోజుల టైలరింగ్ శిక్షణ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికాబివృద్ధి సాదిం చాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు హరిబాబు, వేదాచలం, మునిపార్థసారథి, జ్ఞానప్రసూన, ఉష, ఆనిమేటర్లు ఏకాంబరం, పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలవకొండ మంచినీటిపథకం పనులకు భూమిపూజ

విశాలాంధ్ర - చిల్లకూరు: కలవకొండ గ్రామ ప్రజలు సుదీర్ఘ కాలంగా మంచినీటి సమస్య తో పలు ఇబ్బందులు పడుతున్నారు. కలవకొండ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడంకోసం స్థానిక శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ చేడిమాల నుంచి కలవకొండ వరకు మంచినీరు అందించే పైప్ లైను నిర్మాణం కోసం 19 లక్షల రూపాయల జిల్లా ప్రజాపరిషత్ నిధులను మంజూరు చేయించారని , తెలుగుదేశం నాయ కులు నేలటూరు చిరంజీవి శనివారం తెలిపారు. దీనికి సంబంధించిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ భూమి పూజ కార్యక్రమం నిర్వహిం చారు. అలాగే అరుంధతీయవాడ , హరిజనవాడ మరియు బెస్తపాళెం బిసి కాలనీలో 3 మంచినీటి చేతి బోర్లను వేయించడం జరిగింది.

అమ్మవారి సేవలో పార్లమెంట్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని పార్లమెంట్ కమిటీ సభ్యులు రచన శర్మ ఘోష్, పూజ సింగ్, పల్లవి సింగ్, నిషా, రోహిత్ ఆరోరా, వివేక్ వాట్స్, వినోద్ కుమార్, రీతు జైన్, సోనత్ చిత్వాని అంతేనా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ ప్రసాద్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నవారికి ఆలయాధికారులు అమ్మవారితీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: మాజీ ముఖ్యమంత్రివర్యులు బిజెపి నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఇద్దరి సోదరుల జన్మదినం శనివారం రోజున కావడంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్కే వెంకటరమణారెడ్డి సహకారంతో టిడిపి నాయకులు ఆసూరి బాలాజీ రాయల్ జల్లి మనోహర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు భారీగా బానసంచలు పేలుస్తూ భారీ కేక్‌కట్ చేసి ఒకరికొకరు పంచు కొని తినిపించుకొని ఇద్దరి సోదరులకు జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా తెలియజేశారు. అదేవిధంగా వారిద్దరి నాయకత్వం వర్ధిల్లాలని నినాదా లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆసూరి బాలాజీ రాయల్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయడంతో పాటు ఎందరో యువతకు మార్గదర్శకులైన మా అభిమాన నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి నాయకులు ఆ దేవదేవుని ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు రానున్న రోజుల్లో వారు మరింత ఉన్నత పదవులు అందుకొని ముందుకు సాగాలని భగవంతుని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి టిడిపి నల్లారిఅభిమానులు పాల్గొనడం జరిగింది.

ఎమ్మెల్యేకు సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో శనివారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని టౌన్‌బ్యాంకు నూతన చైర్మన్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగాసత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి శ్రీకాళహస్తికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఖాదర్‌బాషా మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతోనే తకు ఈ పదవులు వచ్చాయన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించి టౌన్‌బ్యాంకు అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు విజయకుమార్, సీవో ధనంజయులు, కమిటీ సభ్యులు మురళి, బాబురెడ్డి, ఆర్ముగం, దొరబాబు, అనిల్‌కుమార్, రాంబాబు, గోవర్ధన్, కవిత తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటిసేవలో కాళీవన ఆశ్రమ పీఠాధిపతి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం గుంటూరు జిల్లా నంబూరు కాళీవన ఆశ్రమ పీఠాధిపతి చంద్రకాళీ ప్రసాద మాతాజీ తన శిష్యబృందంతో దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారికి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మోహన్, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, శుకబ్రహ్మాశ్రమ మేనేజరు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కరాటీ టోర్నమెంటులో నారాయణ విద్యార్థులకు పతకాలు

విద్యతో పాటు క్రీడలూ ముఖ్యం : ప్రిన్సిపాల్ లాలాధర్

విశాలాంధ్ర - చంద్రగిరి: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరమేనని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ లాలాధర్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తుండటం సంతోషంగా ఉందని ఆల్ ఇండియా కరాటీ చాంపియన్ షిప్ పోటీలో పాల్గొని ప్రతిభ చాటి పతకాలు సాధించిన తమ పాఠశాల విద్యార్థులను ఆయన అభినందించారు. శ్రీనివాస మంగాపురం కాలూరు క్రాస్‌లోని నారాయణ పాఠశాల సిబిఎస్‌సి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు కురుకుప్పంలో జరిగిన ఆలిండియా కరాటే టోర్నమెంట్ లో పాల్గొని వివిధ పథ కాలు సాధించారు. పాఠశాలకు చెందిన వి. జీవన్ సాయి, ఎం. ఉద్దీప్, ఎస్. కౌశిక్ సాయి, బి. సాయి మిధున్ రెడ్డి, ఎన్ వి సి ప్రణీత్, సి. మహేష్ వర్మ విజయం సాధించి పతకాలు అందుకొన్నారు. విజేతలందరికీ ప్రముఖ సినీ నటుడు రియాజ్ ఖాన్ చేతులు మీదుగా మెడల్స్, సర్టిఫికెట్, ట్రోఫీ అందించారు. ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపల్స్ లాలాధర్, శ్రీనివాసులు, ఎజిఎం శ్రీనివాస్, డిజిఎం కొండలరావు, కరాటే మాస్టర్ బాలాజి అభినందించారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె,మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం గ్రామానికి చెందిన ధీరజ్ కృష్ణ మొదటి పుట్టినరోజు సందర్భంగా తండ్రి సాయి కృష్ణ అమ్మ ధనలక్ష్మి, మామ సాయి గణేష్, పిన్ని దర్శిత, తాత చంద్ర, అవ్వ జ్యోతి, ఆధ్వర్యంలో శనివారం రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదా నం, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి, అమ్ములు, పద్మావతి, భరత్ కుమార్, పర్య వేక్షకులు ప్రకాష్ వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవి అమ్మవారి దసరా ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని చదల గ్రామంలో వెలిసి ఉండు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దసరా ఉత్సవాలను ఆలయ ట్రస్ట్ చైర్మన్ ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగ ంగా ఈ ఏడాది కూడా దసరా ఉత్సవాలను నిర్వహించడం కొరకు దసరా ఉత్సవాల పోస్టర్లను ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులతో కలిసి శనివారం రోజున ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగా ఈ ఏడాది కూడా పది రోజులపాటు రోజుకు ఒక సాంస్కృతిక కార్యక్రమం తో దసరా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులం దరికీ ప్రతిరోజు మూడ పుట్టల అన్నదాన కార్యక్రమన్ని ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. కావున భక్తులందరూ భారీగా తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నామన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి ట్రస్టు సభ్యులు నరేందర్ రెడ్డి నారాయణరెడ్డి జనసేన నాయకులు విరుపాక్షి హరినాయక్ నాగరాజు నాయక్ శ్రీనివాసులు కుమార్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

' ఉగ్గుపాలనుండే... ' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర -తిరుపతి : మట్టి వాసన తెలిసిన మనిషిగా, గ్రామీణ వాతావరణాన్ని, రైతు జీవితాన్ని తన కవితల్లో ఆవిష్కరించిన అభ్యుదయ కవి పేరూరు బాలసుబ్రమణ్యం అని సినీ నేపథ్య గాయకుడు, పాటల రచయిత పుట్టా పెంచలదాసుఅన్నారు.శనివారం ఉదయం 10 గంటలకు పేరూరు బాలసుబ్రమణ్యం కవితల సంపుటి ఉగ్గుపాలనుండే పుస్తకావిష్కరణ సభ ముఖ్య అతిథిగా హాజరైనారు. తిరుపతి నగరంలోని యశోదనగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో అభ్యుదయ రచయితల సంఘం, వేమన విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ధర్మయ్య సభాధ్యక్షతన పుస్తక ఆవిష్కరణ జరిగింది. ప్రముఖ కవి తిరువాయిపాటి రాజగోపాల్ పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ జీవిత యదార్ధ సంఘటనలను, అనుభవాలను పేరూరు అద్భుత శైలీ శిల్పంతో కవిత్వకరించాడ న్నారు. పుస్తక సమీక్షకులు ఆచార్య వి.సి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ రైతు జీవన స్థితిగతులను ప్రశ్నిస్తూ, కుటుంబ బంధాలను చాటి చెప్పే కవితలని విశ్లేషించారు. పల్లె ప్రకృతిని కవిత్వంలో కళ్లకు కట్టారని అన్నారు.అటు పేదరికాన్ని ఇటు అంగ వైకల్యాన్ని ఎదురొడ్డి కవిగా, కథా రచయితగా ఎదిగిన పేరూరు నేటి తరానికి స్ఫూర్తి అని సాకం నాగరాజ అన్నారు.ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన గంగవరం శ్రీదేవి, టెంకాయల దామోదరం, మన్నవ గంగాధర ప్రసాద్, పల్లిపట్టు నాగరాజు, అంకమనాయుడు తమ ప్రసంగాల్లో పేరూరు లోతైన అధ్యయనాన్ని,కవితా సాధనను, వినూత్న వ్యక్తీకరణను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, వాకా ప్రసాద్, నడ్డి నారాయణ, తోట వెంకటేశ్వర్లు, డాక్టర్ మస్తానమ్మ, మల్లేశ్వరరావు ,జిల్మెళ్ల బాలాజి, వడివేలు, ఉషారాణి, కృష్ణస్వామి రాజు,గాలిగుణశేఖర్ ,గొడుగు చింత గోవిందయ్య, కేశవులు, సుభద్ర, కృష్ణవేణి, విద్వాన్ గోవిందయ్య, దామోదర గుప్తా, కొరమేనుగుంట యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాహితీ మిత్రులు రచయితను ఘనంగా సత్కరించారు.

అవార్డుగ్రహీతలకు సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు స్వీకరించిన సుబ్రహ్మణ్యంశర్మ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు రుద్రయ్య, సుబ్బరామయ్యకు శనివారం పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సన్మానం చేశారు. అవార్డు గ్రహీతలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, బొక్కిసంపాళెం ప్రధానోపాధ్యాయులు రూపేష్, ఉపాధ్యాయులు లింకన్, స్టాలిన్, రుక్మానందరెడ్డి, మురళి, భాను‌ప్రసాద్, గుణశేఖర్, జయశ్రీ, పద్మ, మంజుల, సరిత, పద్మజ, మంజుభార్గవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి రాయుల కోటలో ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - చంద్రగిరి: దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి జాతీయ మహిళా సాధికారత సదస్సుకు విచ్చేయుచున్న ప్రముఖ అతిథులకు ఆతిథ్యం ఏర్పాట్లును అద్భుతంగా చేపట్టాలని అధికారులను స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకటమణి ప్రసాద్(నాని) ఆదేశించారు. శనివారం ఉదయం చంద్రగిరి రాయలకోటలో ప్రముఖ అతిధుల ఆతిథ్యానికి చేస్తున్న ఏర్పాట్లును అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14, 15వ తారీకులలో తిరుపతిలోని ఓ ప్రముఖ హోటల్లో జాతీయ మహిళా సాధికారత సదస్సు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి శాసనసభ, పార్లమె ంటు స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, గవర్నర్లు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మహిళ ప్రతినిధులు హాజరవుతున్నారని తెలి పారు. జాతీయ మహిళా సాధికారత సదస్సుకు హాజరయ్యే ప్రము ఖ అతిధులు, ప్రతినిధులకు ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చంద్రగిరి రాయలకోటలో అతిధులకు ఆతిథ్యం ఇవ్వనున్నట్లు గతంలో ప్రకటించారు . ఆ మేరకు 15వ తారీకు సాయంత్రం చంద్రగిరి రాయల కోటలో నిర్వహిస్తున్న పార్లమెంట్, శాసనసభ మహిళా సాధికారత పై సాంస్కృతిక కార్యక్రమాలు, చారిత్రాత్మకమైన రాయలకోట సందర్శన, ఆహ్లాదకరమైన వాతావర ణంలో రుచికరమైన పసందైన విందు భోజనాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. చంద్రగిరి రాయలకోట సందర్శనకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 400 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు సమాచారం. అతిథులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పంచాయ తీరాజ్ అధికారులు కోట పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పచ్చద నాన్ని ఏర్పాటు చేసి శానిటేషన్ చర్యలు తీసుకోవాలన్నారు. అతిథుల కు రాయలకోటలో చారిత్రక ఘట్టాలు ఉట్టిపడేలా మ్యూజిక్ లైటింగ్ అండ్ సౌండ్స్ షోను ప్రదర్శించే సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. గౌస్ బాషా, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, సర్కార్ ధనుంజయ రెడ్డి, నరశింగాపురం సింగిల్ విండో అధ్యక్షుడు వినోద్ రెడ్డి, పంచాయతీ ఈఓ చంద్రశే ఖర్ రెడ్డి, కన్నయ్య నాయుడు, తహశీల్దార్ శివరాం సుబ్బయ్య, ఎంపీ డీవో వెంకటరత్నంనాయుడు,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా మొక్కల చంద్రశేఖర్ రెడ్డి

11 మంది సభ్యులతో పాలకమండలి ఏర్పాటు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి గ్రామ దేవత అయిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం పాలకమండలి అధ్యక్షులుగా మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, మరో 11 మంది సభ్యులను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీరి పదవీ కాలం రెండేళ్లపాటు ఉంటుందని ఆదేశాలలో పేర్కొంది. పాలక మండల సభ్యులుగా ఆర్. వెంకట ముని, ఎం.గోపీనాథ్, కె.దుర్గా, డి.మునిరత్నమ్మ, పి.పాపమ్మ, జి.దేవి, ఎం.గోపాల్ రెడ్డి, యు.భారతి, ఎం.యోగానంద, బి.వి.స్వప్న, ఎక్స్ అఫీషియో సభ్యురాలుగా పి.పద్మావతి నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయింది. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, పాలక మండలి ఎమ్మెల్యే పులివర్తి నానిని కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని పాలక మండల సభ్యులను సన్మానించి అమ్మవారి ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. నూతన పాలకమండలి నియామకం పట్ల పలువురు పాలక మండలి సభ్యులకు అభినందనలు తెలిపారు.

భద్రతా కారణాల దృశ్యా రాయలకోట సందర్శన నేటి మధ్యాహ్నం రెండు గంటల వరకే

విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో ఉన్న ప్రముఖ చారిత్రక మరియు పర్యాటక స్థలమైన చంద్రగిరి కోటలో కొన్ని భద్రతా కారణాల దృష్ట్యా 14.09.2025 తేది (ఆదివారం) నాడు మధ్యాహ్నం 2:00 గంటల వరకు మాత్రమే పర్యాటకులకు సందర్శన నిమిత్తం అనుమతించబడుతుందని తహసీల్దార్ శివరామ సుబ్బయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కోట సందర్శనకు వచ్చే పర్యాటకులు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని ఆయన పర్యటకులను కోరారు. చంద్రగిరి కోట తేదీ: 15.09.2025 (సోమవారం) నుండి యథాతథంగా పర్యాట కులకు సందర్శన నిమిత్తం అందుబాటులో ఉంటుందని తహసిల్దార్ శివరామ సుబ్బయ్య అధికారికంగా ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 5 లక్షల చెక్కు పంపిణీ చేయడం జరిగినది. బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఎం హరి జూన్ నెల ఆరవ తారీఖున గంగవరం మండలం ఆలకుప్పమ్ నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అతను అక్కడే అశువులుబాశాడు. ఇతని మృతిపై పార్టీ సభ్యులు, శాసనసభ్యులు స్పందించి టిడిపి కార్యకర్తకు రావలసిన భీమా డబ్బు ఐదు లక్షల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగినది. సకాలంలో తమ కష్టాలను గుర్తించి ఆర్థికంగా ఆదుకున్నందుకు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటామని మృతుడి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్ నాయకులు రఘుచంద్రగుప్త దివాకర్ రెడ్డి చిన్న కృష్ణ మంజునాథ్ రెడ్డి ప్రసాద్ గణేష్ జలందర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటలేదు.. నగదు చెల్లించలేదు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పర్యావరణ పరిరక్షణ అవగాహనపై ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న గ్రామాలలో మొక్కలు నాటుటకు ఉపాధి హామీ మండల పరిషత్ అధికారులు సంయుక్తంగా మొక్కలను కొనుగోలు చేశారు. జూన్ 5 తేదీ పెద్ద ఎత్తున మొక్కలు పంపిణీ చేయడానికి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో నిల్వ చేశారు. నాడు తూతు మంత్రంగా మొక్కలు పంపిణీ చేశారు. మిగిలిన మొక్కలను ప్రతి గ్రామంలో ప్రజా ప్రతినిధుల చేతులుగా అందిస్తామని వెల్లడి చేశారు. నాలుగు నెలలు గడుస్తున్న చెట్లకు మోక్షం కనబడలేదు. కార్యాలయాల ఎదుట ఉంటే ప్రశ్నిస్తారన ఆలోచనతో సదరు అధికారులు ఉపాధి హామీ భవనం వెనుక భాగంలో నిల్వ చేశారు. వాటికి ఎలాంటి నీటి సౌకర్యం లేకపోవడంతో ఎండిపోతున్నాయి. ఆపైన మొక్కలను పశువులు విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నాయి. ఉపాధి హామీ పథకం కింద కొనుగోలు చేసిన మొక్కలకు నేటికి నగదు చెల్లించలేదు. గ్రామాల్లో చెట్లు నాటలేదు, అధికారులు నిర్లక్ష్యం వైఖరితో పర్యావరణ పరిరక్షణ కుంటుపడుతున్నది. పర్యావరణ కాపాడాల్సిన అధికారులే, నిర్లక్ష్య వైకిరికి నిదర్శనం. జిల్లా అధికారులు స్పందించి మొక్కలు పంపిణీ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి మరియు ప్రజలను పర్యావరణ పరిరక్షణలో ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మొక్కలు పంపిణీ నోచుకోలేదు.

రాజీయే రాజ మార్గం: సీనియర్ సివిల్ జడ్జి రాజేష్

విశాలాంధ్ర-గూడూరు: చిన్నచిన్న గొడవలతో కేసులు పెట్టుకుని సంవత్సరాలు తరబడి కోర్టులు చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బుని వృధా చేసుకోకుండా లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకొని ఇరువర్గాల వారు ఆనందంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ మాట్లాడుతూ... కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందని, లోక్ అథాలత్ ద్వారా కేసు పరిష్కరించుకుంటే హైకోర్టుకు అప్పీలు ఉండదని తెలిపారు. చిన్నచిన్న గొడవలతో కేసులు పెట్టుకొని కోర్టులు చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతూ ఉంటారని, ఇరు వర్గాల వారు మాట్లాడుకొని లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకుంటే ఇద్దరూ విజయం సాధించినట్లేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బివి సులోచన రాణి, ఏపీపీ లక్ష్మీనారాయణ, బార్ వైస్ ప్రెసిడెంట్ పి.హరి ప్రసాద్, న్యాయవాదులు పార్వతయ్య, కోటేశ్వరరావు, మహబూబ్ బాషా, పోలీసు మరియు కోర్టు సిబ్బంది. కక్షిదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులకు శరవన్నవరాత్రుల ఆహ్వానం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: విజయదశమిని పురస్కరించుకొని తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగునున్న శరవన్నవరాత్రులకు విచ్చేసి అమ్మవారి ఆశీర్వాదం పొందాలని కోరుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులకు శ్రీ చెంగాలమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.ప్రసన్న లక్ష్మి ఆహ్వాన పత్రిక అందజేశారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో కార్యనిర్వహణాధికారి ప్రసన్న లక్ష్మి ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి, శరవన్నవరాత్రుల ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా బీమా చెక్కు పంపిణి

విశాలాంధ్ర-పలమనేరు: బైరెడ్డిపల్లి మండలంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి పార్టీ తరఫున అందిన ప్రమాద భీమా చెక్కును పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి బాధిత కుటుంబీకులకు శనివారం అందజేశారు. బైరెడ్డిపల్లి మండలం లక్కన పల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఎం.హరి జూన్ 6న గంగవరం మండలంలోని ఆలకుప్పం నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనం పై వస్తుండగా కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఇలా ఉండగా మృతుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో ప్రమాద భీమా వర్తించింది. దీంతో పార్టీ తరఫున అందిన 5 లక్షల ప్రమాద బీమా చెక్కును స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పార్టీ కార్యాలయంలో మృతుని కుటుంబీకులకు అందజేశారు. కష్టకాలంలో తమను ఆర్థికంగా ఆదుకున్నందుకు పార్టీకి మరియు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, నాయకులు రఘుచంద్రగుప్త, దివాకర్ రెడ్డి, చెన్న కృష్ణ, మంజునాథ్, రెడ్డి ప్రసాద్, గణేష్, జలంధర్, రమణ తదితరులున్నారు.

ఘనంగా ప్రవక్త పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-వి.కోట: మండలంలోని కృష్ణాపురం సమీపంలో ఉన్న సయ్యద్ అలీ పీరాన్ ఎడుకేషనల్, చారిటబల్ ట్రస్ట్ లో శనివారం దారుల్ ఉలూమ్ ఆధ్వర్యంలో అహ్లె సున్నత్ హజ్రత్ సయ్యద్ అలీ పీరాన్ ఖాదరీ వారి ఆధ్వర్యంలో మహ్మద్ ప్రవక్త 1500వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి ప్రవక్త కు సంబంధించిన వివిధ చారిత్రక వస్తువులను సందర్శకుల కోసం దర్శనార్థం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టీ ఎస్. ఎం. జే. జుహూరీ మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి సందేశకులు మహ్మద్ ప్రవక్త మార్గంలో పయనించేందుకు ప్రతి ముస్లిం సిద్ధంగా ఉండాలని సూచించారు. తమ ట్రస్ట్ లో వరుసగా ఇది 19 వ సంవత్సరం చేపట్టిన కార్యక్రమమని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులతో పాటు చిత్తూరు జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రవక్త కు చెందిన ఆనవాళ్లను దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తారని ఈ పవిత్రమైన పర్వదినాన్ని జరుపుకునేందుకు సరిహద్దు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక నుండి అనేక మంది వచ్చారని అన్నారు. ప్రతి సంవత్సరం అంతకంతకూ పెరుగుతూ ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ నివాసులుతో పాటు జిల్లా పరిషత్ ముఖ్య సలహాదారు ఎస్.ఎ.గౌస్ లు హాజరై ప్రవక్త కు చెందిన వస్తువులను సందర్శించారు. పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రస్ట్ తరపున వేలాదిగా వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కార్య నిర్వాహకులు సయ్యద్ ముజాహిద్, సయ్యద్ ఇస్మాయిల్ (వేలూరు) మౌలానా సలీముద్దీన్, నియామతుల్లా, ప్రధానోపాధ్యాయులు మహ్మద్ అలీ, ట్రస్ట్ కార్యదర్శి రియాజ్ అహ్మద్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములు రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని మేలుమాయి గ్రామానికి చెందిన పలమనేరు ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీరాములు రెడ్డితో పాటు వారి కుటుంబీకులను పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పరామర్శించారు. శ్రీరాములు రెడ్డి పెద్ద కుమారుడు దామోదర్ రెడ్డి ఆకస్మిక మరణం చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న ఆయన దామోదర్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబీకులను పరామర్శించి తన సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సంతాప కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు గంగవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి మరియు శ్రీనివాసులు తదితరులున్నారు.

వివాదాస్పద డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్‌పై సూళ్లూరుపేట రూరల్ పరిసర ప్రాంతంలోని కొన్నేంబట్టు, పెరిమిటిపాడు ప్రాంతంలో పరిశీలించి మంజూరైన 10 ఎకరాల భూమిలో సూళ్లూరుపేట మున్సిపాలిటీలోని చెత్తను ఇక్కడ వేసేందుకు వీలు లేదని గ్రామస్తులు అడ్డుకొని కలెక్టర్ కు, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి విన్నవించుకోగా స్పందించిన ఎమ్మెల్యే శనివారం సంఘటనా స్థలానికి చేరుకొని ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడి వాళ్ళ అభిప్రాయాలు సేకరించారు. త్వరలోనే తగు చర్యలు తీసుకుంటామని చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారులతో చర్చించి గ్రామస్తులకు ఇబ్బందులు పడకుండా ఉండేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సులూరుపేట తాసిల్దార్ గోపీనాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పచ్చ మాధవ నాయుడు, ఏజీ కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గం - రాజ మార్గం

జూనియర్ సివిల్ జడ్జి పూర్ణిమా దేవి

విశాలాంధ్ర-పాకాల: కేసుల సత్వర పరిష్కారానికి రాజీమార్గమే రాజమార్గమని పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పూర్ణిమా దేవి పేర్కొన్నారు. శనివారం పాకాల కోర్టు నందు జూనియర్ సివిల్ జడ్జి పూర్ణిమదేవి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నచిన్న గొడవలతో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బుని వృధా చేసుకోకుండా లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకొని ఇరువర్గాల వారు సంతోషంగా ఉండాలన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందని, లోక్ అథాలత్ ద్వారా పరిష్కారమయ్యే కేసులకు హైకోర్టు లో సైతం అప్పీలు ఉండదని తెలిపారు. చిన్నచిన్న గొడవలతో కేసులు పెట్టుకొని కోర్టులు చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతూ ఉంటారని, ఇరు వర్గాల వారు మాట్లాడుకొని లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకుంటే ఇద్దరూ విజయం సాధించినట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గురు స్వామి నాయుడు, చిన్న రెడ్డప్ప నాయుడు, సలీం, మధుసూదన్ రెడ్డి, గౌరీ శంకర్ రాజు, పోలీసు మరియు కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

పాడిరైతుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు



విశాలాంధ్ర-గూడూరు: పాడిరైతుల అభ్యున్నతికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ వానాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం నెలరోజులపాటు ఉచితంగా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరుగుతుందన్నారు.. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గుండాల లీలావతి, ఆరికట్ల బాలకృష్ణవ నాయుడు, డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 245 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలోని సీనియర్ సివిల్ కోర్టు నందు శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు 245 కేసులు పరిష్కారం అయినట్లు సీనియర్ సివిల్ జడ్జి వావిలి ఆదినారాయణ తెలిపారు. ఇందులో సివిల్ కేసులు03, క్రిమినల్ కేసులు186 మరియు బ్యాంకు వివాద కేసులు56 కాగా మొత్తం రికవరీ చేసి 35 లక్షల 66 వేల 5 వందల డెబ్భై ఒక్క రూపాయలు అందింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి వావిలి నారాయణ మాట్లాడుతూ... కక్షిదారులు సామరస్య మైన పరిష్కారమునకు అంగీకరిస్తే ధనము మరియు సమయం ఆదా అవుతుంది అని తెలిపారు. అలాగే కక్షిదారులు రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే ఈ లోక్ అదాలత్ నందు సివిల్ ధావాలపై కోర్టుకు కట్టిన ఫీజును తిరిగి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్, సీనియర్ న్యాయవాదులు రాజారెడ్డి, లక్ష్మీపతి, పరమశివప్ప, నారాయణరెడ్డి, ఆంజనేయులు మరియు జూనియర్ న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీస్ అధికారులు, బిఎస్ఎన్ఎల్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

విశాలాంధ్ర-సత్యవేడు: మండలంలోని 28 పంచాయతీలకు 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయినట్లు స్థానిక మండల పరిషత్ పరిపాలనాధికారి త్రివిక్రమరావు పేర్కొన్నారు. మండలంలో అత్యధికంగా సత్యవేడు మేజర్ పంచాయతీకి రూ.14,23,607లు నిధులు విడుదల కాగా అత్యల్పంగా మల్లవారిపాళెం పడమర పంచాయతీకి రూ.65,548లు విడుదలయ్యాయి. పంచాయతీల వారీగా పరిశీలిస్తే అల్లప్పగుంట పంచాయతీకి రూ.1,44,654లు, ఏఎంపురంకు రూ.1,18,260లు, అంబాకం రూ. 2,14,580లు, ఆరూరు రూ.1,60,416లు, చెరివి రూ2,27,499 లు, చిన్నఈటిపాకం రూ.1,25696 లు, దాసుకుప్పం రూ.5,22,3005 లు, ఇరుగుళం 2,82,178లు, జడేరి రూ. 83,896 లు, కాదిరివేడు రూ.1,95,928లు. కాళమనాయుడుపేట రూ.1,83,991లు. కన్నావరం రూ.2.42,695లు, కొల్లడం రూ.1,09,956లు, కొత్త మారికుప్పం రూ.1,63,060లు, మదనంబేడు రూ.4,01,088లు, మదనంజేరి రూ. 1,08,858 లు, మల్లవారిపాళెం ఈస్ట్ రూ.2,81,833లు, ఎన్ఆర్ అగ్రహారం రూ.65,811లు, పివిపురం రూ.3.47,964లు, పెద్దఈటిపాకం రూ. 2.45.601లు, పుదుకుప్పం రూ1,30,345లు, రాజగోపాలపురం రూ.2,21,199లు, రేపల్లెవాడ రూ.1,31,556 లు, శిరుణంబూదూరు రూ.2,33,595 లు, వానెల్లూరు రూ.2,86,786 లు. వీఆర్ కండ్రిగ రూ.81,118లు విడుదల చేయడం జరిగిందని ఆయన వివరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: పేద ప్రజల ఆరోగ్యానికి అండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి కార్యక్రమం ద్వారా లక్షలాదిమంది ప్రజలను ఆదుకుంటున్నారు. దీనిలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ఒక కోటి 71 లక్షల 61వేల 228 రూపాయలను అందజేయగా, శనివారం నాడు మరో 30 మంది లబ్ధిదారులకు 22,59,799 రూపాయలను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదలను ఆదుకోవడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, పచ్చ మాధవ నాయుడు, కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన జానపద సంబరాలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ మరియు కళా భారత్ వెంకటగిరి వారి ఆధ్వర్యంలో సూళ్లూరుపేటలోని హోలీ క్రాస్ స్కూల్ వేదికగా జానపద సంబరాలు కార్యక్రమం విజయవంతంగా జరిగాయి. జానపద, శాస్త్రీయ నృత్యకళాకారులు 70 మంది వరకూ పాల్గొని తమ కళారూపాలను ప్రదర్శించి జానపద సంబరాలు కార్యక్రమాన్ని విజయవం తం చేశారు. నృత్యకళాకారులందరికి మెమోంటో సర్టిఫికెట్ ను ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్స్ డాన్స్ మాస్టర్ పి.మస్తాన్ బాబు, నాయుడుపేట డాన్స్ మాస్టర్ జిడి చేతులమీదుగా అందించారు.

లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని పరమేశ్వరమంగళం కేకేసి కళాశాల సమీపంలో శుక్రవారం రాత్రి సుమారు 8.30 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై వైపు వెళ్తున్న టిఎన్29 ఎవి 8788 నెంబరు గల లారీ అతివేగంగా నడుస్తూ ముందుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడు సతీష్ అరక్కోణం మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతి చెందిన సతీష్, నలోలింక్ అనే ప్రైవేట్ సంస్థలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. గాయపడిన వ్యక్తిని తిరుపతిలోని రుయా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

వేపగుంట విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పుత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలు కార్వేటినగరం డైట్ కళాశాలలో జరిగాయి. ఈ నెల 11 మరియు 12వ తేదీ లో జరిగిన థియేటర్ ఆర్ట్ లో వేపగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్ యేసు కుమార్, పూజిత అనుష్క, దీక్షిత జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందారు వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు పాటల పోటీల్లో సమీరా, సబిత, తృతీయ బహుమతి పొందారు, ఇన్స్ట్రుమెంట్ మ్యూజిక్ లో జాన్ వెస్లి, హార్థిక్ ప్రోత్సాహక బహుమతి పొందినట్లు కళా ఉత్సవ్ నోడల్ ఆఫీసర్ రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ విజయ కుమార్ మరియు డైట్ సూపర్ డెంట్ కృపాలక్ష్మి వైస్ ప్రిన్సిపాల్ దామోదరం వేణుగోపాల్ శుభాషిణి శైలజ మేడం, వేపగుంట ఉపాధ్యాయ బృందం, పుత్తూరు ఎంపీపీ మునివేలు సర్పంచ్ గిరిజా ప్రసాద్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు బాలాజీ పాఠశాల ఛైర్పర్సన్ బుజ్జిబాబు మరియు విజయకర్ ఫౌండేషన్ డైరెక్టర్స్ కెవిఎన్ నాయుడు మోటివేటర్ భాగ్యరాజ్ విద్యార్థులకు మరియు గైడ్ టీచర్ కరుణాకర్ అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు సబ్ డివిజన్ పరిధిలో ని పలమనేరు 220 కెవిఎ సబ్ స్టేషన్, వి.కోట 132 కెవిఎ సబ్ స్టేషన్ల పరిధిలో జాతీయ రహదారిపై టవర్లు ఏర్పాటు చేస్తున్న కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని డీఈఈ జీవన్ కుమార్ తెలిపారు. పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, వి.కోట మండలాలలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు దీనిని గమనించి సహకరించాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంఎల్సీ కంచర్ల

విశాలాంధ్ర-రామకుప్పం: పేదప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ అందరికీ ఆదుకోవడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి తెలుసని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు శనివారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయం లో ఏర్పాటు చేసిన వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం పేద ప్రజల పాలిట ఆపద్బంధువుడిగా ఆదుకోవడమే ఆయనకు తెలుసని ఇందులో భాగంగానే రైతులు సాగు చేసుకుంటున్న పంటలపై అటవీ సమీప ప్రాంతాలలో ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు చెక్కులు అందజేశారు అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి 26 మంది దరఖాస్తు చేసుకోగా 23 లక్షల 21 వేల రూపాయల చెక్కులను అదే విధంగా ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు 39 మందికి గాను 3 లక్షల 21వేల రూపాయల చెక్కులను బాధితులకు అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ సర్పంచులు సీతాపతి, మహ్మద్ రఫీ, వెంకట్రామే గౌడు, ఐటీడిపి సురేష్, శంకరప్ప, మంజునాథ్, బాలు, సుబ్రి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్లో 308 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్లో 308 కేసులు పరిష్కారమయ్యాయి. జ్యూడిషియల్ కోర్టు న్యాయమూర్తి వెంకట నాగరాజు అధ్యక్షతన జరిగిన లోక్ అదాలత్లో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వివిధ కేసులకు పరిష్కారం లభించింది. ఇందులో భాగంగా క్రిమినల్ కేసులు 65,సివిల్ 4. పీఎల్పీ (బ్యాంకు) 23, కేసులను పరిష్కరించినట్లు పేర్కొన్నారు.ఈ కేసులకు సంబంధించి రూ.32,08,262లు రికవరీ చేసినట్లు కోర్టు అధికారులు పేర్కొన్నారు.అదే విధంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ కోర్టుకు సంబంధించి 216 అడ్మిషన్ కేసులను పరిష్కరించినట్లు ఈ సందర్భంగా న్యాయమూర్తి వెంకటనాగరాజు పేర్కొన్నారు.అడ్మిషన్ కేసులకు సంబంధించి రూ.2 లక్షల 97వేలు రికవరీ జరిగింది.లైక్ ఆదాలత్లో డబ్బు,సమయం వృథా కాకుండా ఇరు వైపులా కక్షిదారులు విజయం సాధిస్తారని తెలిపారు. బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న మేడసాని మోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయక స్వామివారిని అష్టావధాని మేడసాని మోహన్ దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెంటెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు ఉన్నారు.

విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-గూడూరు: ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఎంఈవో ర్యాలయం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో బైక్ జాతా పోస్టర్లును విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్థిక, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బైక్ జాతాను ద్విహించనున్నామన్నారు. ఈనెల 25వ తేదీన విజయవాడలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని రణభేరి పేరుతో యూటీఎఫ్ ధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలతోపాటు విద్యారంగ సవ లను సత్వరమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సుధీర్, రవి, మురళీ సింగ్, ప్రసాద్, మాధవరావు, శివాజీ, మురళీమోహన్, గురు నాదం, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ జాతర ఘనంగా ఎన్నడూ లేని విధంగా నిర్వహించాం: కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణంలో తెలుగు గంగ గెస్ట్ హౌస్ నందు రాష్ట్ర పండుగ అయిన శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ జాతర ఘనంగా జరిగినందున నిర్వహించిన పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్కురుగొండ్ల రామకృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధ గురువారాల్లో జరిగిన వెంకటగిరి పోలేరమ్మ జాతరను ఎలాంటి ఆటంకాలు లేకుండా వైభవంగా నిర్వహించామని విఐపి లకు ప్రాధాన్యత ఇవ్వకుండా భక్తులే వీఐపీలుగా భావించి సాధ్యమైనంత వరకు వీఐపీలు తాకిన తగ్గించినట్లు తెలిపారు పోలేరమ్మ గుడి అభివృద్ధికి చర్యలు చేపడతామని తెలిపారు అన్ని శాఖల వారు సమర్థవంతంగా పనిచేసే జాతర విద్యానికి విజయవంతం చేశారని ఆర్టీసీ ద్వారా బయట ప్రాంతాల నుంచి 1,50,000 మంది జనాలు జాతరలో పాల్గొన్నట్లు తెలిపారు మొట్టమొదటిసారి విరూప మండపం దగ్గర విరూపాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించినట్లు తెలిపారు పోలేరమ్మ దేవస్థానం తాత్కాలికి చైర్మన్ గొల్లగుంట మురళీకృష్ణ మాట్లాడుతూ గత ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ మొట్టమొదటిసారిగా జాతరని ఆనందంగా ఉందని జాతర మొదలైనప్పటినుండి విరూపం వరకు ప్రతి ఒక్కరూ ఎంతో కష్టంతో పనిచేసే అతలను విజయవంతం చేశారని తెలిపారు దేవస్థానం ఈవో ఆర్య భూమి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరను నిర్వహించడం ఆనందంగా ఉందని వంద రూపాయలు 300 రూపాయలు టికెట్లు అమ్మకం ద్వారా 28 లక్షల 56,300 హుండీల ద్వారా 22 లక్షల 83230 రూపాయలు ఆదాయం వచ్చిందని గత సంవత్సరం కంటే ఆదాయం పెరిగినట్లు భక్తులు కూడా పెరిగినట్లు తెలిపారు ఏఎంసి చైర్మన్ పునుగోటి విశ్వనాథం మాట్లాడుతూ ఆచారాలకు సాంప్రదాయాలకు అనుగుణంగా ఈ సంవత్సరం జాతర నిర్వహించడం స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణ నిరంతర పర్యవేక్షిస్తూ అధికారులకు కమిటీ సభ్యులకు సలహాలు ఇస్తూ విరూపం అయ్యేవరకు అన్ని కార్యక్రమాలు దగ్గరుండి నిర్వహించడం వలన జాతర విజయవంతం అయిందని తెలిపారు స్థానిక సీఐ ఏవి రమణ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక రక్షణ బలగాలతో ఎలాంటి ఆంజనేయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని జాతర పూర్తయ్యే వరకు నిరంతరం ఆయన పని చేయించారని క్యూలైన్లలో వీఐపీలకు ఎక్కువ ప్రాధాన్యత లేకుండా ఎస్పీ పరవైక్షన్లో సమర్థవంతంగా నిర్వహించామని చిన్న చిన్న తప్పులు జరిగిన వాటిని వచ్చే సంవత్సరం ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటామని తెలిపారున్, కమిటీ సభ్యులు, రాష్ట్ర చేనేత డైరెక్టర్, డక్కిలి, రూరల్ మండలాల అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు, రాష్ట్ర, నియోజకవర్గం అనుబంధం కమిటి సభ్యులు, జనసేన టౌన్ అధ్యక్షులు, టౌన్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నల్లగుండ్రాయి స్వామి ఆలయంలో దొంగతనం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం కడపనత్తం గ్రామంలో వెలసిన అలివేలు మంగమ్మ పద్మావతి సమేత నల్లగుండ్రాయి స్వామి దేవాలయము నందు శుక్రవారం రాత్రి దొంగతనము జరిగినది. దేవాలయంలోని హుండీని పగలగొట్టి 2 లక్షల విలువ చేసే నగదు ముడుపులో కట్టినటువంటి బంగారు తాళిబొట్లు వెండి దీపాలు దోచుకుని వెళ్లినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. అనంతరం పోలీసువారికి ఫిర్యాదు చేయగా క్లూస్టీమ్ వారు వచ్చి ఫింగర్ ప్రింట్స్ ను సేకరించడం జరిగినది.ఇదే క్రమంలో గ్రామ సమీపంలోని వెంగమార్లపల్లి గ్రామంలో కూడా గుడిలో దొంగతనం జరిగినట్లు గ్రామస్తులు తెలియజేశారు. రెండు నెలలకు పూర్వం కూడా బైరెడ్డిపల్లి మండలం బాట గంగమ్మ గుడిలో ఇదే విధమైనటువంటి దొంగతనం జరిగినది.ఇంతవరకు పోలీసు వారు దొంగలను పట్టుకోలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే గుళ్ళల్లో జరుగుతున్న దొంగతనాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి దొంగలను పట్టుకోవాలని వారు తెలియజేస్తున్నారు. క్లూస్ టీం ఇన్స్పెక్టర్ ఆర్ఎస్ సతీష్ కుమార్ తమ బృందంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించడం జరిగినది.

అగ్ని ప్రమాదంలో కార్మికుడు మృతి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రూరల్ పరిధిలోని ఓ పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటు చేసుకొని ఒకరు మృతి, 9 మందికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. గూడూరు రూరల్ సిఐ కిషోర్ బాబు వివరాల మేరకు ఫ్యాక్టరీలో జింక్ పాట్(తొట్టె) ప్రదేశంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ప్రమాదం జరిగిందన్నారు. మృతుడు ఉత్తరప్రదేశ్ కు చెందిన ఆదిత్య కుమార్ (30) గా గుర్తించామన్నారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. సంఘటన స్థలాన్ని తాసిల్దార్ ప్రసాద్, రూరల్ సిఐ కిషోర్ బాబు పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పలువురు కార్మికులు మాట్లాడుతూ జింక్ పాట్ (తొట్టె) వద్ద 600 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుందని హైడ్రోజన్ ఎంత వాల్యూమ్ ఉందో కనుకున్నేందుకు సల్ఫర్ రాడ్ను వెలిగిస్తారు. అందులో గ్యాస్ తక్కువ మోతాదులో ఉంటే ఎటువంటి ఇబ్బంది ఉండదని ఎక్కువ మోతాదులో గ్యాస్ నిల్వలు ఉన్న కారణంగా ఒత్తిడికి గురై జింక్ పాట్ ఒక్కసారిగా పగలడంతో ఆ జింక్ ద్రావణం మొత్తం వెదజల్లి అక్కడే పని చేస్తున్న మెయింటెన్స్ డిపార్ట్ మెంట్ కార్మికులైన పది మంది ఆదిత్య కుమార్ అక్కడిక్కడే జింక్ పాట్ లో పడి శరీరం కూడా ద్రవంలో కరిగిపోయింది. మరి కొందరైన శ్యామ్ సుందర్, సతీష్ కుమార్, అమాన్ దివేది, సోమియా పాండా, హీ రేంద్ర ప్రతాప్ సింగ్, బబ్బులు భగత్, శశికాంత్ మిశ్రా, విక్కీ కుమార్, గణేష్ రాయ్, అభ్య కుమార్ సింగ్ లకు గాయాలు కావడంతో నెల్లూరు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా కొంత మంది కార్మికులు మెరుగైన వైద్యం నిమిత్తం చెన్నైకి తరలించడం జరిగింది. మృతుడైన మెయింటెన్స్ డిపార్ట్ మెంట్ కార్మికుడైన ఆదిత్య కుమార్ కు మూడు సంవత్సరాల బాబు, మూడు నెలల పాప ఉందని తెలిపారు.. మృతుడు శవం కూడా కరిగి పోవడం తో సాటి కార్మికులు కన్నీటి పర్వతమయ్యారు. కంపెనీ కార్మికులు మృతుడు కుటుంబానికి 50 లక్షలరూపాయలు నష్ట పరిహారంతో పాటు అతని కుటుంబానికి పోషణ వరకు ప్రతి నెల కొంత నగదును కంపెనీ కుటుంబ సభ్యులకు అందచేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం భద్రతా నియమాలను అనుసరించి కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

ఎంవి రావు ఫౌండేషన్ కు ప్రజాసేవరత్న పురస్కారం

విశాలాంధ్ర-కోట: కోటమండలం చెందోడు గ్రామానికి చెందిన స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మి పేరిట ఏర్పాటు చేసిన ఎంవిరావు ఫౌండేషన్ కు శనివారం పల్నాడుజిల్లా చిలకలూరిపేట పట్టణంలోని కెమిస్ట్ అండ్ రిజిస్ట్ మెడికల్ అసోసియేషన్ హాల్లో జయజయ సాయిట్రస్ట్ వారి సౌజన్యంతో ప్రజాసేవ రత్న పురస్కారం అందుకొంది. జాతీయస్థాయి గుర్తింపు పొందిన జయజయ సాయి ట్రస్ట్ నిర్వాహకులు పూసపాటి బాలాజీ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ సేవా రంగంలలో కృషి చేసిన ఉపాధ్యాయ, కళాకారులను గుర్తించి 2025 శ్రీసాయి ప్రజాసేవ రత్న అవార్డులను అందచేశారు. కోటమండలం చెందోడు గ్రామంలో పదవీ విరమణ చేసిన, అధ్యాపకునిగా శ్రీ విద్యా వికాస్ పాఠశాల యాజమాన్య సభ్యులుగా ఉన్న స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు పేరిట 2009లో ఎంవి రావు ఫౌండేషన్ స్థాపించి నెల్లూరు,తిరుపతి జిల్లాల వ్యాప్తంగా 10500 కార్యక్రమాలు 2022 వరకు నిర్వహించడం జరిగింది. ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ముప్పవరపు ఆదిలక్ష్మి కి వచ్చే ప్రభుత్వ పెన్షన్ ద్వారా నిస్వార్థంగా విద్య వైద్య రంగాలతో పాటు విద్యార్థులకు చేయూత ప్రతిభావంతులకు పురస్కారాలు నిర్వహించి పలువురు ప్రశంసలు మన్ననలు అందుకున్నారు.ఈ క్రమంలో పల్నాడుజిల్లా చిలకలూరిపేట పట్టణానికి చెందిన జైజై సాయి ట్రస్ట్ వారు ప్రజాసేవ రత్న పురస్కారాన్ని,ప్రశంసాపత్రాన్ని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ,సెక్రెటరీ విజయలక్ష్మిలకు అందజేసి సత్కరించారు. అనంతరం ఫౌండేషన్ నిర్వాహకులు రాజ్యలక్ష్మి,సుధారాణి,పద్మజ, సాంబశివరావులు కలిసి లీలామోహన్ కృష్ణను విజయలక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జయజయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ,శిరిడీకి చెందిన దత్త సాయి అన్నప్రసాదం చైర్మన్ మద్ది రమేష్ బాబు దంపతులు, చిలకలూరిపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కరిముల్లా,మున్సిపల్ చైర్మన్ రహంతుల్లా,డాక్టర్ సుష్మ, హైదరాబాదుకు చెందిన కరోనా సైంటిస్ట్ ఆచార్యతో పాటు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో కేంద్ర ఆర్థిక మంత్రి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద వారికి టిటిడి జెఈవో వీరబ్రహ్మం, టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, ఆలయ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవిఎస్వో రాధాకృష్ణమూర్తి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఎమ్మార్వో రామానుజుల నాయక్, ఆలయ ఏఈవో దేవరాజులు, సూపరిండెంట్ రమేష్, ప్రసాద్, తిరుచానూరు ఎస్సై అరుణ, ఇన్స్పెక్టర్లు సుబ్బరాయుడు, చలపతి, సుభాస్కర్ నాయుడు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో కూటమి నాయకులు కేంద్రమంత్రిని కలిసి సీతారాముల చిత్రపటాన్ని అందజేశారు.

జాతీయ మహిళా సాధికారత సదస్సుకు 220 ప్రత్యేక వాహనాలు, డ్రైవర్లకు దిశా నిర్దేశం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 14, 15వ తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారత సదస్సు కోసం భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఆహ్వానితులైన మహిళా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రతినిధుల సౌకర్యార్థం ప్రభుత్వం 220 వాహనాలను ప్రత్యే కంగా ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మార్గదర్శ కంలో ఈ సదస్సుకి ఏర్పాటు చేయబడిన వాహన డ్రైవర్లతో రవాణాశాఖ అధికారులు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ప్రాంతీయ రవాణా శాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ ఈ సమావేశంలో పాల్గొన్న డ్రైవర్లకు క్రమశిక్షణతో విధేయత, అంకిత భావంతో సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని, మహిళా ప్రతినిధుల ప్రతిష్టకు భంగం కలగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. విచ్చేసిన ప్రతినిధులతో మర్యాదపూర్వ కంగా మెలగాలని మంచి వేష ధారణతో మెలగాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాణాలను విధిగా పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఈ చర్యల ద్వారా ప్రభుత్వ ప్రతిష్ట నిలబడి సదస్సు విజయవంతం కావాలని డ్రైవర్లకు స్పష్టమైన మార్గదర్శకత్వం అందించారు.మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో మహిళా సాధికార తకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి, ప్రత్యక్ష సేవలందించడంలో ఒక మహిళగా గర్వంతో పాల్గొంటున్నామని హర్షం వ్యక్తం చేశారు.

విశ్వం విద్యా సంస్థలకు జాతీయ పురస్కారం

"భారతీయ శిక్షణ రత్న అవార్డు - 2025" అవార్డు ప్రదానం

విశాలాంధ్ర -తిరుపతి : బెంగళూరులో ఘనంగా నిర్వహించిన "భారతీయ శిక్షణ రత్న అవార్డ్స్ 2025" కార్యక్రమంలో తిరుపతి విశ్వం సైనిక్ నవోదయ కోచింగ్ ఇన్స్టిట్యూట్కు "బెస్ట్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ది ఇయర్ 2025" జాతీయ అవార్డు లభించింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ సంతోష్ హెగ్డే, ప్రముఖ విద్యావేత్త శ్రీమతి రంజనా రాజోరా శర్మ చేతుల మీదుగా విశ్వం విద్యా సంస్థల డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి,విశ్వశ్రీ స్వీకరించారు.కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యా రంగంలో విశ్వం నిరంతరం పాటిస్తున్న ఉన్నత ప్రమాణాలు, క్రమశిక్షణ, విలువలతో కూడిన శిక్షణ, జాతీయ స్థాయిలో విద్యార్థులు సాధిస్తున్న విజయాలు ఈ అవార్డుకు కారణమని పేర్కొన్నారు.విశ్వం సైనిక్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులను ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్, మిలటరీ స్కూల్స్, నవోదయ విద్యాలయాలు వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం పొందేలా శిక్షణ ఇస్తూ ప్రతి ఏడాది వందలాది విజయాలను నమోదు చేస్తోంది. ముఖ్యంగా 2025 విద్యా సంవత్సరంలో సైనిక్ స్కూల్ ఎంట్రన్స్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించడం విశేషమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కర్ణాటక రాష్ట్ర మంత్రి, శాసనసభ సభ్యులు హెచ్. అంజనేయ, ఆధ్యాత్మిక నాయకులు డా. మలయ శాంతముని, నటుడు చేతన్ కుమార్ పాల్గొని విశ్వం విద్యా సంస్థలకు అభినందనలు తెలియజేసి, ఎన్. విశ్వచందన్ రెడ్డికి మెమెంటోను అందజేశారు.

పరిశ్రమలు-ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్ళాలి

మన లక్ష్యం-ప్రపంచ స్థాయిలో ఈసీ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందువరుసలో నిలవడం : పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి

పెట్టుబడిదారుల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : పరిశ్రమలు, ప్రభుత్వం కలిసి ముందుకు వెళితేనే ప్రపంచ స్థాయిలో ఈసీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ముందువరుసలో ఉంటామని పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ తెలిపారు. శనివారం ఉదయం తిరుపతిలోని కెన్సెస్ హొటల్ నందు ఏర్పాటు చేసిన సులభతర వాణిజ్య అవగాహన ప్రాంతీయ సదస్సులో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ హాజరవగా, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ విర్చువల్‌గా హాజరై పరిశ్రమ యజమా నులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. గ్లోబల్ స్థాయిలో భారత్ అనేది విస్తృతమైన అవకాశాలున్న దేశం అని ఆ అవకాశాలను వాడుకోవా లంటే ప్రస్తుత వ్యవస్థలో సరళీకరణ, ఆన్‌లైన్ సౌకర్యాలు, నమ్మకం ఆధారిత విధానం ఉండాలన్నారు. అప్పుడు మాత్రమే దేశం డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుందన్నారు. ఈసీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే కాన్సెప్ట్ 1990ల నుంచే మొదలైందని, 1991-92లో ఆర్థిక సంస్కరణ లు వచ్చాయని, అప్పటి నుంచి ఇది మరింత ప్రాధాన్యం సంతరించు కుందన్నారు. ఏ పెట్టుబడైనా (ఎఫ్డిఐ గానీ, డొమెస్టిక్ గానీ) సులభంగా జరిగేలా చేస్తేనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుం దన్నారు. భారత ప్రభుత్వం ఇటీవల 23 ప్రయారిటీ ఏరియాస్ గుర్తించిందని, వీటిలో ఫైర్ అప్రూవల్స్, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్స్, లేఅవుట్ అప్రూవల్స్ వంటి అంశాలు ఉన్నాయని, వీటిపై రాష్ట్రాల పనితీరు ఆధారంగా ర్యాంకింగ్ చేస్తున్నారన్నారు. చిన్న స్థాయి వ్యాపారాలు ఏ అనుమతి లేకుండానే వెంటనే ప్రారంభించేలా లిస్ట్ తయారు చేయాలని, ఉదాహరణకు, ట్రేడ్ లైసెన్స్ అవసరం లేని వ్యాపారాలు ఉంటే వాటిని గుర్తించాలన్నారు. పరిశ్రమల సంఘాలు (సీఐఐ, ఎస్ఎంఈ, ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఈ టి సి.) ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు ఇవ్వాలన్నారు. 2025 నాటికి భారత్ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వచ్చే 10-15 ఏళ్లలో ప్రపంచంలో టాప్ 2 లోకి రావడానికి అవకాశ ముందన్నారు. ఎమ్మెస్ఎంఇ ముఖ్యంగా సూక్ష్మ, చిన్న పరిశ్రమలు క్వాలిటీ మైలురాళ్లకు చేరుకోవాలంటే ప్రభుత్వ సహాయం అవసరం ఉంటుందన్నారు. మీరు సెక్టార్ వారీగా అవసరాలను తెలపాలని ఉదాహరణకు సిటిపి (కామన్ టెస్టింగ్/ప్రాసె సింగ్ ఫెసిలిటీస్) కోసం 20% లేదా 30% గ్రాంట్ కు మేము మద్దతు ఇస్తామన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రాధాన్యతలలో పారిశ్రామిక అభివృద్ధి అగ్రస్థానంలో ఉందని పెట్టుబడిదారుల సమస్యలను వేగంగా పరిష్కరి ంచ డమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐఐసి జెడ్ఎమ్ విజయ్ భరత్ రెడ్డి, పరిశ్రమల శాఖ డిడి మురళి, సంబంధిత లైన్ అధికారులు, పారిశ్రామికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగుల కృషి మరువలేనిది - వీసి అప్పారావు

విశాలాంధ్ర -తిరుపతి : యూనివర్సిటీ అభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులు చేసిన కృషిని ఎన్నటికీ మరువమని ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ అప్పారావు పేర్కొన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు శుక్రవారం సెనేట్ హాల్లో శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొంది 15 ఏళ్ల కాలం పూర్తి చేసుకున్న 35 మంది రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. అనంతరం వీసీ ప్రొఫెసర్ అప్పారావు మాట్లా డుతూ.. యూనివర్సిటీకి విశ్రాంత ఉద్యోగులు అందించిన సేవలను కొనియాడారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు మాట్లా డుతూ.. రిటైర్డ్ ఉద్యోగుల అనుభవాలు ఈ తరం ఉద్యోగులకు అవసరమని పేర్కొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ దేవేంద్రనాథ్ మాట్లాడుతూ.. యూని వర్సిటీ అభివృద్ధికి తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ రిజిస్ట్రార్ చంద్రయ్య, రిటైర్డ్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రమణ్యం రెడ్డి, విజయ్ కుమార్, పలువురురిటైర్డ్‌ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఏపీ అడ్వకేట్ జనరల్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయము వద్ద ఏఈఓ దేవరాజులు, సూపరింటిడెంట్ రమేష్ ఆలయ అర్చకులు, ఆలయ మర్యాదగాతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు శ్రీ పద్మావతి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

టీటీడీ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవాదా యశాఖ సెక్రటరీ హరి జవహర్ లాల్, బోర్డు సభ్యులుగా సుదర్శన్ వేణు శనివారం శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు.టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమే తంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీఈవోభాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుమలలోని పలు ప్రాంతాల్లో టీటీడీ ఈవో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ముందుగా కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన ఆయన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. రోజు రోజుకూ మారుతున్న టెక్నాలజీని అనుసరించి నూతన సాఫ్ట్‌వేర్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని సూచించారు.తిరుమలలో మిస్సింగ్ పర్సన్స్ గుర్తించే ప్రక్రియ మరింత వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తిరుమలలోని ప్రతి అంగుళాన్ని మానిటర్ చేయగల విధంగా సిబ్బందిని నియమించి కమాండ్ కంట్రోల్ సెంటర్ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు.రియల్ టైమ్‌లో వ్యక్తుల గుర్తింపు, ఘటనలపై నిఘా కోసం ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను వినియోగించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఈవో ఎల్ టీ సిబ్బందితో కూడా టెక్నాలజీ వినియోగంపై చర్చించారు.అనంతరం ఈవో లగేజీ కౌంటర్‌ను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. దర్శన టోకెన్ పొందిన సమయం, దర్శనం పూర్తైన సమయాలను వాకబు చేశారు. ఈ సందర్భంగా భక్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ శ్రీవారి దర్శనం టీటీడీ సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2 కు చేరుకుని భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం, మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతాలకు చెందిన శ్రీవారి సేవకులతో మాట్లాడారు. భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీవారి సేవకులకు మరింత నాణ్యమైన శిక్షణ ఇచ్చి తద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీపీఆర్వో డాక్టర్ టి.రవికి సూచించారు.ఈ తనిఖీల్లో ఈవో వెంట సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, హెల్త్ ఆఫీసర్ డా. మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.